## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కురుమూర్తిలో హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

దేవరకద్రరూరల్(చిన్న చింతకుంట), జనవరి 27 : రాష్ట్రంలో గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం చిన్న చింతకుంట మండలం కురుమూర్తి గ్రామంలో సర్పంచ్, నాయకులతో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## 12 మంది సీఐల బదిలీ

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జనవనరి 27 : జిల్లాలోని ఆయా పోలీస్‌స్టేషన్లలో పనిచేస్తున్న 12 మంది సీఐలను బదిలీలు చేస్తూ శనివారం హైదరాబాద్ ఐజీపీ మల్టీజోన్-2 తరుణ్‌జోష్ ఉత్తర్వు లు జారీ చేశారు. జి.రాజేశ్వర్ గౌడ్ (డీఎస్పీ మహబూబ్‌నగర్) ఐజీపీ మల్టీజోన్‌కు, బి.బిమేశ్వర్‌కుమార్ (వీఆర్, సంగారెడ్డి) మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పీఎస్‌కు, ఏ.సైదులు (మహబూబ్‌నగర్ వన్‌టౌన్) ఐజీపీ మల్టీజోన్‌కు, ఏ.శివకుమార్ (ఐజీపీ మల్టీజోన్) డీఎస్పీ మహబూబ్‌నగర్‌కు, ఏ.రమేశ్‌బాబు (జడ్చర్ల టౌన్) ఐజీపీ మల్టీజోన్‌కు, కొమోటోలా ఆదిరెడ్డి (డీటీసీ, నల్లగొండ) జడ్చర్ల టౌన్ పీఎస్‌కు, కే.జములప్ప (జడ్చర్ల రూరల్) ఐజీపీ మ ల్టీజోన్‌కు, నాగార్జునగౌడ్ (డీఎస్పీ, సూర్యపేట) జ డ్చర్ల రూరల్ సర్కిల్‌కు, బి.గాంధీనాయక్ (నల్లగొండ హాలియా) మహబూబ్‌నగర్ రూర ల్ సర్కిల్‌కు, దూలం స్వామి గౌడ్ (మహబూబ్‌నగర్ రూ రల్) మహబూబ్‌నగర్ టూటౌన్ పీఎస్‌కు, ఏ.ప్రవీణ్‌కుమార్ (మహబూబ్‌నగర్ టూటౌన్ పీఎ స్) సీసీఎస్ మహబూబ్‌నగర్‌కు, ఎం.బాలస్వామి (సీపీఎస్ మహబూబ్‌నగర్) డీటీసీ జడ్చర్లకు బదిలీ అయ్యారు.

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Bandrapalli Village కి చెందిన Bangi Subbu S/o Bangi Nagaraju, age 38 years, Occ: Business, R/o H.no.10-5-T/42, Bandrapalli Village, Chinna Chinthakunta Mandal, Mahabubnagar Dist., **Applicant/ Borrower,** Smt. B. Manemma W/o Bangi Subbu, age 36 years, Occ: Pvt. Employee, R/o H.No.4-32, Dhanwada Village & Mandal, Narayanpet Dist., **Co-Borrower / Prop. Holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రసుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY
Residential house bearing H.No.10-5-T/42, Assessment No.656, constructed in plot admeasuring 230 Sq.Yrds., having built up area of 848 SFt., Block No.10, situated at Bandrapalli Village, Chinna Chinthakunta Mandal, Mahabubnagar Dist., which is bounded as under : **East:** Basement of Srinivas Goud, **West:** Road, **North:** Road, **South:** Open place of Raju.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Annasagar Village కి చెందిన Mangali Nagaraju S/o Mangali Jangaiah, age 36 years, Occ: Business, R/o H.No.2-99, Annasagar Village, Bhoothpur Mandal, Mahabubnagar Dist., **Applicant/ Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రసుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY
Old Dilapidated house converted into open plot bearing H.No.2-181, admeasuring 142 Sq.Yrds., Assessment No.567, situated at Annasagar Village Shivara, Bhoothpur Mandal, Mahabubnagar Dist., which is bounded as under: **East:** Open place of GP Land, **West:** 15 Ft CC Road, **North:** Open place of GP Land, **South:** 6 Ft Path, House of M Laxmamma, and M. Jangaiah
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Patharched Village కి చెందిన Mangali Balraj S/o Muneppa, age 34 years, Occ: Business, R/o H.No.2-69, Patharched Village, Narva Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రసుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY
Open residential plot bearing Plot No.5 & 34 admeasuring 320 Sq.Yrds., out of Sy.No.242/A/a situated at Decent Colony, Makthal Village Shivar, Makthal Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** 30 Ft. Road, **West:** 30 ft. Road, **North:** Plot No.4 & 35, **South:** 30 Ft. Road
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Abdul Qayyum S/o Abdul-Gafar Kalwal, age 30 years, R/o H.No.14-117/1, Kalwal Street, Utkoor Village & Mandal, Narayanpet Dist. **Applicant/ Borrower/Prop.Holder** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇబ్బీ ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
Residential house bearing H.No. 7-67, Assessment No.998, constructed in plot admeasuring 99.61 Sq.Yrds., having built up area of 539 SFT., (Tin roof) situated at Marikal Village, Marikal Mandal,Narayanpet Dist. which is bounded as under : **East:** House of Tailer Veeranna, **West:** Abdullah Wood working machine,**North:** House of Hussain, **South:** 3 Ft. Seri, Vadde Sujatha House, 15 Ft. Road.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Raju Perapalla S/o Ramulu, age 34 years, Occ:Business, R/o H.No.5-72, Maddur Village, Maddur Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower / Prop.Holder** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇబ్బీ ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
Residential house bearing H.No.2-76/2 which is renumbered as H.No. 17-86. Assessment No.1655, constructed in plot admeasuring 48 Sq.Yrds., having built up area of 432 SFT., and first floor builtup area 324 SFT., situated at Maddur village Shivara of Maddur Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** Public way, **West:** Road, **North:** House of Shyam Prasad, **South:** Hotel of Rasool Sab.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

# 'ఉత్తమ ఫలితాలు సాధించాలి'

మూసాపేట, జనవరి 27 : విద్యార్థులు ఏకగ్రతతో ఉంటూ ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈవో రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. శనివారం మూసాపేటలో చెకుముకి పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో తెలుగు మీడియం పోల్కంపల్లి, ఇంగ్లిష్ మీడియంలో మూసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మండల టాఫర్‌గా నిలిచినట్లు ఎంఈవో తెలిపారు. అనంతరం పుస్తకాలతోపాటు, ధ్రువపత్రాలను అందజేసి, బహుమతులను అందజేశారు. అదేవిధంగా తెలంగాణ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం అడ్డాకుల ఎంఆర్‌సీలో మండల స్థాయి చెకుముకి సంబురాలను నిర్వహించారు. ఈ పోటీలకు అడ్డాకుల, పోన్నకల్, శాఖాపూర్, రాచాల, కందూరు, కన్మనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు సైన్స్ ప్రతిభ పోటీల్లో పాల్గొన్నట్లు ప్రధానోపాధ్యాయుడు కురుమూర్తి తెలిపారు. ఈ పోటీల్లో తెలుగు మీడియంలో పోన్నకల్ పాఠశాల విద్యార్థులు మండల టాఫర్లుగా నిలవగా, ఇంగ్లిష్ మీడియంలో కందూరు టాఫర్‌గా నలిచినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు జేబీవీ సంబంధించిన పుస్తకాలతోపాటు, ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జ్యోతి, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులకు పాల్గొన్నారు.

జడ్చర్ల: విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేసిన నిర్వాహకులు

### బాదేపల్లి జెడ్పీ హైస్కూల్‌లో..

జడ్చర్లటౌన్, జనవరి 27 : మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి బాలుర జెడ్పీహైస్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. హెచ్ఎం చంద్రకళ సమక్షంలో నిర్వహించిన పోటీల్లో 7 పాఠశాలలకు చెందిన తెలుగు, ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు మీడియం విభాగంలో బాదేపల్లి బాలుర ఉన్నత పాఠశాల, ఇంగ్లిష్ విభాగంలో బాలానగర్ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. వీరు ఫిబ్రవరి 4వ తేదీన నిర్వహించే జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ, గోవిందనాయక్, సునీల్‌కుమార్, అబ్దుల్ అలీం, శంకర్ బాబు, గోపాల్, భాగ్యలక్ష్మి, మల్లస్వామి, శ్రీదేవి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

### మిడ్జిల్‌లో..

మిడ్జిల్, జనవరి 27 : విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీసేందుకు చెకుముకి సైన్స్ పోటీలు దోహదపడుతాయని హెచ్ఎం సరస్వతమ్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండలాధ్యక్షుడు నర్సింహులు పాల్గొన్నారు.

### రాజాపూర్‌లో..

రాజాపూర్, జనవరి 27 : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఉపాధ్యాయుడు ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఇంగ్లిష్ మీడియం నుంచి కేజీబీవీ విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. తెలుగు మీడియంలో రాజాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రథమ బహుమతి, తిర్మలాపూర్ పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించారు. విద్యార్థులకు ఉమ్మడి జిల్లా జేవీవీ ఇన్‌చార్జి శ్యాంసుందర్ బహుమతులు అందించారు.

మూసాపేట : పుస్తకాలు అందజేస్తున్న ఎంఈవో

రాజాపూర్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

మిడ్జిల్ : విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

## పారదర్శకంగా విచారణ చేపట్టాలి

- అదనపు కలెక్టర్ మోహన్‌రావు

వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

మహబూబ్‌నగర్, జనవరి 27 : డబుల్‌బెడ్రూం ఇండ్లపై విచారణ పకడ్బందీగా చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు అధికారులను ఆదేశించారు. శనివారం దివిటిపల్లి వద్ద ఉన్న డబుల్‌బెడ్రూం ఇండ్లను అదనపు కలెక్టర్ హౌసింగ్ జిల్లా అధికారి భాస్కర్‌తో కలిసి పరిశీలించారు. విచారణ చేస్తున్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారదర్శకంగా విచారణ చేపట్టాలని సూచించారు.

## విద్యార్థులకు ఖేల్‌కూద్ పోటీలు

నారాయణపేట, జనవరి 27 : పట్టణంలోని సింగార్‌బేస్ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో పాలమూరు విభాగ్ స్థాయి (పాత పాలమూరు) ఖేల్ కూద్ పోటీలను శనివారం సరస్వతి విద్యాపీఠం విభాగ్ కార్యదర్శి ఎల్లప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన శిశుమందిర్ పాఠశాలల గొప్పతనాన్ని, క్రీడలతో కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు రతంగపాండురెడ్డి, కోశాధికారి ప్రసాద్‌శెట్టి, పాలమూరు విభాగం విద్వత్ పరిషత్ కన్వీనర్ లక్ష్మయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు

దేవరకద్ర, జనవరి 27 : అనుమతి లేకుండా మట్టిని తరలిస్తే చర్యలు తీసుకుంటామని తాసీల్దార్ శ్రీనివాసులు హెచ్చరించారు. మండలంలోని నార్లోనికుంట, బస్వాపూర్, గూరకొండ గ్రామ శివారులోని రెట్టపేట గట్టు ప్రాంతంలో మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు సర్పంచ్ రామాంజనేయులు, గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో సిబ్బంది ఘటన ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. కాగా అక్కడ ఉన్న హిటాచీని స్వాధీనం చేసుకొని జిల్లా మైనింగ్ అధికారులకు, కలెక్టర్‌కు సమాచారం ఇచ్చినట్లు తాసీల్దార్ పేర్కొన్నారు.

## పాఠశాల తనిఖీ

బాలానగర్, జనవరి 27 : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను ఏఎంవో శ్రీనివాస్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు పట్టిక, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం 2వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశంలోని ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.

## జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చాటాలి

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 27 : బీహార్ రాష్ట్రంలో ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయస్థాయి గో-గేమ్ సీనియర్ టోర్నీలో పాల్గొనే రాష్ట్ర జట్లు తరలివెళ్లాయి. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మైనార్టీ గురుకుల పాఠశాలల స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ అర్జున్‌కుమార్ క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభచాటాలన్నారు. మహిళ జట్టులో షభానా, సుమయ్య, ఆసియా, ముఫ్లిహ. పురుషుల జట్టులో నుమేర్, నవీన్, అమాన్, ఉస్మాన్, అర్షద్ ఉన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నసీరుల్లా హైదర్, గులాం అఫ్రోజ్, ఉపాధ్యక్షుడు మహ్మద్‌షకీల్ పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే గ్రామాల అభివృద్ధి

మాట్లాడుతున్న సర్పంచ్ సుమంగళ

ఊట్కూర్, జనవరి 27 : ప్రజల సహకారంతోనే గ్రామాలను అభివృద్ధి పథంలోకి తెచ్చామని సర్పంచులు సూర్యప్రకాశ్‌రెడ్డి, సుమంగళ అన్నారు. శనివారం ఊట్కూర్, తిప్రాన్‌పల్లిలో నిర్వహించిన గ్రామసభలను ఉద్దేశించి వారు మాట్లాడారు. వార్డుల వారీగా చేపట్టాల్సిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, వీధిలైట్లు, ఇంకుడు గుంతల నిర్మాణ పనులపై గ్రామసభలో చర్చించారు. ఉపాధి పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను ఈజీఎస్ అధికారులు చదివి వినిపించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమలత, ఉపసర్పంచ్ ఒబేదుర్ రహెమాన్, ఏపీవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం

ఊట్కూర్, జనవరి 27 : చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేశ్, డిఫెన్స్ కౌన్సెల్ లక్ష్మీపతిగౌడ్, దత్తాత్రేయ అన్నారు. మండలంలోని నిడుగుర్తిలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టం దృష్టిలో ప్రతిఒక్కరూ సమానమేనని తెలిపారు. పట్టాదారు పాసు పుస్తకాల చట్టం, ఆర్‌ఓఆర్, కౌలుదారు, బాల్యవివాహాలు, బాలకార్మిక, వరకట్న వేధింపుల చట్టం, సఖి సెంటర్ తదితర వాటి గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు శృతి, గణేశ్‌రెడ్డి, ప్రశాంతి పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ స్వచ్ఛత పాటించాలి

మక్తల్ టౌన్, జనవరి 27 : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎక్కడబడితే అక్కడ చెత్తను వేయకుండా తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని సూచించారు.

## ఒత్తిడిని తగ్గించేందుకు 'నో బ్యాగ్ డే'

ఊట్కూర్, జనవరి 27 : పిల్లలపై మానసిక ఒత్తిడిని తగ్గించడం కోసమే విద్యాశాఖ ఆధ్వర్యంలో 'నో బ్యాగ్ డే' నిర్వహిస్తున్నట్లు నిడుగుర్తి యూపీఎస్ హెచ్ఎం లక్ష్మారెడ్డి అన్నారు. ఇందులో భాగంగా శనివారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## నిలువురాళ్లపై అవగాహన

మాగనూరు, జనవరి 27: నిలువురాళ్లు ప్రాచీన మానవుల ఖగోళశాస్త్ర జ్ఞానాన్ని సూచిస్తాయని ఆర్కియాలజిస్ట్ ప్రొఫెసర్ ఏకే రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిలువురాళ్లపై స్క్రీన్ ద్వారా చేసి అవగాహన కల్పించారు. శిలా కట్టడాలు 3వేల సంవత్సరాల పూర్వం నిర్మించినవన్నారు. నిలువురాళ్ల వరుసలను ప్రాచీనకాలంలో కాల గమనానికి అనుగుణంగా ఉపయోగించి ఉంటారని తెలిపారు. ఇక్కడ ఉన్న నక్షత్ర మండల రూపాలు దక్షిణ ఆసియాలో అతి పురాతనమైనవిగా చెప్పారు. కార్యక్రమంలో డీఆర్పీ నరేందర్, హెచ్ఎం నర్సింహులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం

జడ్చర్ల, జనవరి 27 : జడ్చర్లలోని చంద్రాగార్డెన్స్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచంద్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్‌తోపాటు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి హాజరయ్యారు. పార్లమెంట్ ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. జడ్చర్లను ఇండస్ట్రీయల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని వంశీచంద్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 1 నుంచి నియోజకవర్గంలో బెల్ట్‌షాపులను పూర్తిగా ముసివేస్తున్నట్లు వెల్లడించారు.

## సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకోవాలి

నారాయణపేట, జనవరి 27 : సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని మిస్సింగ్ కేసులను పరిష్కరించాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్టులు, చార్జిషీట్లు, సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఫోక్సో, రేప్ కేసుల్లో దర్యాప్తు వేగం పెంచాలని, కీలకమైన కేసుల్లో శాస్త్రీయ పద్ధతుల్లో సమగ్రంగా దర్యాప్తు చేపట్టాలన్నారు. సమావేశంలో డీఎస్పీలు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సీఐలు రవిబాబు, రాంలాల్, జనార్దన్, ఎస్సైలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ యోగేశ్‌గౌతమ్

## ఫిబ్రవరి 27, 28న జాతీయ సదస్సు

పాలమూరు, జనవరి 27 : పాలమూరు విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 27, 28 తేదీల్లో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు పీయూ ఉపకులపతి లక్ష్మీకాంత్‌రాథోడ్ శనివారం పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి పీయూలో ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సుకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ప్రధాన వక్తగా వ్యవహరించనున్నారని తెలిపారు. సదస్సులో వివిధ దేశాల శాస్త్రవేత్తలు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రకిరణ్ ఉన్నారు.

## 30న క్రికెట్ జట్ల ఎంపికలు

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 27 : స్కూల్ గేమ్స్ ఫేడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన ఉమ్మడి జిల్లా క్రికెట్ అండర్-14 బాలుర జట్ల ఎంపిక లు నిర్వహిస్తున్నట్లు ఎస్జీఎఫ్ సెక్రటరీ రమేశ్‌బాబు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9గంటలకు జడ్చర్ల మినీస్టేడియం మైదానంలో ఎంపికలు ఉంటాయన్నారు. విద్యార్థులు బోనఫైడ్, ఆధార్‌కార్డుతో హాజరుకావాలని సూచించారు. వివరాలకు 9985375737 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఒకటిన ఖోఖో జట్ల ఎంపిక

భువనగిరిలో ఫిబ్రవరి 9 నుంచి 11వ తేదీ వరకు రాష్ట్రస్థాయి సీనియర్ ఖోఖో టోర్నీ నిర్వహించనున్నారు. ఈ టోర్నీలో పాల్గొనే ఉమ్మడి జిల్లా మహిళా, పురుషుల జట్ల ఎంపికలను ఫిబ్రవరి 1వ తేదీన నారాయణపేట జిల్లా దామరగిద్ద తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు ఖోఖో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఒబేదుల్లా కొత్వాల్, వీలియమ్స్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. క్రీడాకారులు ఉదయం 9గంటలకు పీఈటీలు రమేశ్, కృష్ణయ్యలకు రిపోర్టు చేయాలని కోరారు. వివరాలకు 8074622253 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## విద్యార్థులకు విలేజ్ ఇన్నోవేటర్ అవార్డు

జడ్చర్ల టౌన్, జనవరి 27 : గ్రామీణ ఇన్నోవేటర్ అవార్డుల ఎంపికలో భాగంగా జడ్చర్లకు చెందిన శ్లోకా స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఏడో తరగతి విద్యార్థి త్రిష వాతావరణం కంట్రోల్ చే